# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 29 ఆగష్టు 2025


## వాడవాడలా కొలువు దీరిన గణనాధుడు

**రాయచోటి ఆగస్ట్ 28 ప్రభాతవార్త :**

పట్టణంలోనే వాడవాడలా గణనాథులను కొలువు తీర్చారు బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తపేట స్టేట్ హనుమాన్ వీధిలో చిన్నారుల ఆధ్వర్యంలో గణనాథుడిని కొలువు తీర్చారు పట్టణ వ్యాప్తంగా వినాయ క నవరాత్రులు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.కమిటీ నిర్వాహకులు మంటపాన్ని సుందరీకరంగా అలంకరించారు.అనంతరం వేదపండితులు గుణశేఖర్ శర్మ తో మంత్రోచ్ఛరణలతో వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు గావించారు.పూజలు అనంతరం భక్తులకు వినాయక దర్శనం.కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.స్వామి వారి ఆశీస్సులతో అష్టైశ్వర్యా,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాక్షించారు. హనుమాన్ వీధి ప్రజలు,కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## వాడ వాడలా కొలువైన గణనాథులు

**దువ్వూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులోనూ చుట్టుపక్కల గ్రామాలలోను వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం వాడవాడల వినాయక విగ్రహాలను ప్రజలు, భక్తులు కలిసి నెలకొల్పారు. ఈ సందర్భంగా వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండలంలో సుమారు 130 విగ్రహాలను నెలకొల్పారు. మండల కేంద్రమైన దువ్వూరు లోని వనం వీధి, ఇందిరా నగర్, అశోక్ నగర్, కొత్త కొట్టాలు తదితర వీధుల్లో భారీ వినాయక విగ్రహాలను నెలకొల్పి పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా వీధిలోని ప్రజలకు అన్నదాన సౌకర్యం కూడా నిర్వహించారు.

### 64 మంది బాధితులకు 71.24లక్షల రూపాయల

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**రాయచోటి ఆగస్ట్ 28 ప్రభాతవార్త :**

రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకుగాను ఎంతో ఖర్చు చేసి నీసహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవుగా రాయచోటి నియోజకవర్గం నుండి 62 మంది లబ్ధిదారులకు 60.24 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. అలాగే ఇద్దరు loc బాధితులకు రూ. 11.00 లక్షలు చెక్కులు అందించడం జరిగింది.



## క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్



**రాయచోటి ఆగస్ట్ 28 ప్రభాతవార్త :**

గురువారం రోజు మధ్యాహ్నం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు.. ఇందులో భాగంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

### భక్తులను ఆకట్టుకుంటున్న

## "ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయక విగ్రహం"



ప్రత్యేక అలంకరణలో వినాయక స్వామి

**పీలేరు ఆగస్టు 28 ప్రభాతవార్త :**

పీలేరు పట్టణంలో "ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయక విగ్రహం" భక్తులను ఆకట్టుకుంటోంది. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఏటా పీలేరు పట్టణంలో అనేక కేంద్రాల్లో వివిధ రూపాలు, అలంకారాల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా జరుగుతుంది. అదేవిధంగా పట్టణంలోని కామాటంపల్లి బాల వినాయక సెంటర్లో నవరసాల సోదరులు ఏడాదికి ఏడాది అన్ని వినాయక కేంద్రాలకు భిన్నంగా విగ్రహ ప్రతిష్ట చేస్తూ గత 35 ఏళ్లుగా భక్తులను ఆకట్టుకోవడం బాల వినాయక కేంద్రం ప్రత్యేకత. అలాగే ఈ ఏడాది కూడా వారు పాల ధారతో శివలింగం అభిషేకం, ఎకో ఫ్రెండ్లీ మట్టి విగ్రహం ఏర్పాటుచేసి అందరి మన్ననలు పొందుతుండడం విశేషం. పీలేరు పట్టణంలో సుమారు వందకుపైగా కేంద్రాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు జరిగింది. అయితే వీటన్నిటికి భిన్నంగా ప్రకృతి ప్రేమికులుగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా బాల వినాయక కేంద్రం ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహం భక్తులను ఆకట్టుకుంటూ కొద్ది సమయం వారిని అక్కడ నిలిచేలా చేస్తోందన్నది చర్చనీయాంశం.

# సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



హెలిపాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



సీఎం పర్యటన ఏర్పాట్లను చర్చిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జగన్మోహన్ రాజు

**రాజంపేట ఆగస్టు28, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లపై దృష్టి సాధించింది. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడులు బోయినపల్లిలో పర్యటించారు. టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను చర్చించారు. బోయిన్పల్లి లోని మేకల దొడ్డి ప్రాంతంలో 2000 మందితో జరిగే సభలో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులతో పాటు మరో నలుగురితో సీఎం భేటీ కానున్నారు. హెలిపాడ్ స్థలాన్ని నేడు ఖరారు చేసే అవకాశం ఉంది. హెలిపాడ్ కోసం ఎన్టీఆర్ కాలనీ వద్ద కూడా స్థలాన్ని జిల్లా అధికార యంత్రాంగం పరిశీలించింది. హెలిప్యాడ్ కూడా బోయినపల్లి పరిసర ప్రాంతంలోనే ఏర్పాటు చేస్తారని సమాచారం. రాజంపేట సబ్ కలెక్టర్ భావన కూడా గురువారం ఏర్పాట్లు సమీక్షించింది. సీఎంఓ నుంచి కూడా అధికారులు రాజంపేటకు చేరుకున్నారు. వారు కూడా సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.

## ఉపాధిహామీ పథకంలో ప్రజలకు అవసరమైన పనులు

### టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు





**రాజంపేట ఆగస్టు28, ప్రభాతవార్త**

ఉపాధి హామీతో పథకంతో పేద కూలీలకు ఉపాధి దొరకాలి. ప్రజా శ్రేయస్సు ఉండాలి. ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి దుర్వినియోగానికి పాల్పడితే సహించేది లేదని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం బోయినపల్లిలోని శ్రీ శక్తి భవనంలో నియోజకవర్గస్థాయి ఉపాధి హామీ పథకం అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వంలో మాదిరి దోచుకుంటామంటే కుదరదని,అధికారులు కూడా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ఉపాధి హామీ పథకాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవినీతికి ప్రోత్సహించే అధికారులకు కూడా ఇబ్బందులు తప్పవని ఆయన స్పష్టం చేశారు. పేద ప్రజలకు మంచి చేసేందుకు ప్రవేశపెట్టిన పథకాన్ని కొందరు పక్కదారి పట్టిస్తూ భారీగా లాభ పడుతున్నారని, అతి త్వరలోనే ఆ అవినీతిని అరికట్టి పేద ప్రజలకు మంచి చేసేలా చర్యలు ఉంటాయని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రతి ప్రభుత్వ పథకాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని, అలా అమలు చేసే అధికారులకు తాము అండగా ఉంటామని ఆయన చెప్పారు. అలా కాకుండా అవకతవకలకు పాల్పడితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. గ్రామాలలో అభివృద్ధిపై దృష్టి సారించాలని, ఉపాధి హామీ ద్వారా గ్రామాలలో చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని, కేవలం పని పెట్టాలని ఎక్కడపడితే అక్కడ పెట్టి ఉపయోగం లేని పనులు చేయడం వల్ల అటు డబ్బు ఇటు సమయం వృధా అవుతుందని పేర్కొన్నారు .అంతేకాకుండా 2014 సంవత్సరం నుండి 2019 వరకు ఉపాధి హామీలో జరిగిన కొన్ని పనులకు 2019 వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ పనులను ఆన్లైన్లో నుంచి తీసివేయడం ద్వారా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. 2024 కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అవి తిరిగి బిల్లులు చెల్లించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి ప్రతాప్, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఏపీవో లు, ఉపాధి హామీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు జగన్మోహన్ రాజు ను ఘనంగా సన్మానించారు.

## జగన్మోహన్ రాజు అసెంబ్లీ ఇన్చార్జిగా అధికారిక ప్రకటన

**రాజంపేట ఆగస్టు28, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజును నియమిస్తూ పార్టీ అధిష్టానం గురువారం అధికారిక ప్రకటన జారీ చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జగన్మోహన్ రాజును రాజంపేట అసెంబ్లీ బాధ్యునిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20న విజయవాడలో జరిగిన ఉమ్మడి కడప జిల్లా పార్టీ నేతల సమావేశంలో జగన్మోహన్ రాజును పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అధికారికంగా పార్టీ అధ్యక్షుడు ప్రకటనతో చమర్తి అనుచరులు హర్షం వ్యక్తం చేశారు.

# 42 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**దువ్వూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నీలాపురం, దాసరి పల్లె గ్రామాల మధ్యలో 42 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ముందుగా వచ్చిన సమాచారం మేరకు మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, ఎస్సై వినోద్ కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేయగా అక్కడి నుండి రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న 42 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకొని అక్కడే ఉన్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వారిని అదుపులోకి తీసుకునే సమయంలో పోలీసులపై తిరగబడేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 42 ఎర్ర చందనందుంగలు, గొడ్డలి, కొన్ని రాళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో తమిళనాడుకు చెందిన రాజేంద్రన్ కుమారన్, దువ్వూరు మండలం దాసరి పల్లెకు చెందిన ముత్తూరు బసప్ప, చింతకొమ్మదిన్నె కు చెందిన సయ్యద్ దర్బార్ భాష, కడపకు చెందిన సయ్యద్ అబ్దుల్ లను అరెస్టు చేసి మైదుకూరు కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

## వైభవంగా పూజలు అందుకుంటున్న గణనాథుడు

**పీలేరు , ఆగస్టు 28 ప్రభాతవార్త:**

అంగరంగ వైభవంగా వినాయక చవితి సంబరాలు పీలేరులో అంబరాన్నంటాయి. పట్టణం, గ్రామం తేడా లేకుండా వినాయక నామస్మరణలో ఊరూ వాడా పూజలు నిర్వహించారు. పీలేరు మండలంలో దాదాపు 150 కేంద్రాల్లో గణనాథులు కొలువు దీర్చారు. ఒక్క పీలేరు పట్టణంలోనే వందకుపైగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. విభిన్న ఆకృతులతో మండపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. వివిధ రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకారమైన వినాయక మండపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యల్లమంద క్రాస్, వినాయక స్వామి ఆలయం. మార్కెట్ కమిటీ, శివాలయం, కన్యకాపరమేశ్వరి సెంటర్లలోని భారీ వినాయక విగ్రహాలు అందరికీ ఆకట్టుకున్నాయి. ఆయా కేంద్రాల నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. బుధవారం. గురువారం వినాయకుడిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో పట్టణంలో ఎటు చూసినా సందడి నెలకొంది. గణేష్ మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



### బాల్య వివాహాలు, చిన్న వయసులోనే గర్భధారణ

# అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప కలెక్టరేట్ ఆగస్టు28, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు గౌరవ సెక్రటరీ కంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారి సూచనలు మేరకు కడప నగరం దండు గిరిజనుల కాలనీ నందు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్సా (గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం 2015, నల్సా (సంవాద్ అట్టడుగు బలహీన ఆదివాసులు మరియు డినోటిఫైడ్ / సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం,) పథకం 2025, నల్సా (ఆశ అవగాహన మద్దతు సహాయం మరియు చర్య) బాల్యవివాహాలను నిర్మూలించడానికి ప్రామాణిక ఆపరేటింగ్ విధానం 2025, గిరిజన ప్రజలలో బాల్య వివాహాలు చిన్న వయసులోనే గర్భధారణ అంశాలపై అవగాహన కలిగించడం జరిగినది, పిల్లలు బాగా చదివించి ఉన్నత స్థానాలకు చేర్చాలి, విద్య హక్కు చట్టం, వివాహ వయస్సు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి, భారత రాజ్యాంగం, ఆర్టికల్ 21, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను తెలియజేశారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగలై ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు ప్రవీణ్ కుమార్ మరియు రవితేజ, రెడ్స్ ఎన్జీవో కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ మరియు సిఎస్డబ్ల్యూ నిర్మల, పారా లీగల్ వాలంటరీ ఈశ్వరయ్య మరియు గిరిజనులు పాల్గొన్నారు.



## పులివెందుల సబ్ జైలు విజిట్:

**కడప కలెక్టరేట్ ఆగస్టు28, ప్రభాతవార్త**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు పులి వెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, టాయిలెట్లను, వంట గదిని, రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో పులివెందుల సబ్ జైలు సూపర్డెంట్, పారా లీగల్ వాలంటరీ మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన

**ఒంటిమిట్ట ఆగస్టు 28( ప్రభాతవార్త)**

ఒంటిమిట్ట మండలం నర్వకాటి పల్లి భోగేపల్లి సుగాలి తండాలో గురువారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఆర్ఇడిఎస్ ఎన్జీవో వారు బాల్య వివాహాలు, త్వరితగతిన వచ్చే గర్భధారణ పై తండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆహ్వాన సదస్సులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లలు నష్టపోతారని ఆ విధంగా వివాహాలు చేస్తే చట్ట పరంగా తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చేసినవారు కటకటాలపాలు కావలసింది వస్తుందన్నారు. పిసిఎంఏ 2006 చట్ట ప్రకారం 2 సంవత్సరములు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరిగినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని తెలియజేశారు. 1098 టోల్ నెంబర్ కి సమాచారం అందించాలని అడ్వకేట్ రామదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం కోర్టు స్టాఫ్ మధు, ఒంటిమిట్ట హెడ్ కానిస్టేబుల్ జగన్నాథ్ రెడ్డి, నాగేంద్ర రాజు,రవీంద్రా, సి ఎస్ డబల్యు కీర్తి వర్ధన్, తాండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మహా గణపతికి కు ఘనంగా పూజలు



**రామసముద్రం ఆగస్టు 28 ప్రభాతవార్త**

మండల పరిధిలో వాడ వాడల మహా గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. రాత్రి స్వామి వారికి పూజారి అనిల్ స్వామి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. విగ్నేశ్వర స్వామి వారి మహోత్సవ పూజా కార్యక్రమంలో మేటి రైతు ఆవార్డ్ గ్రహీత సి. చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి కళావతమ్మ,దామోదర్ రెడ్డి,శ్రీనివాసులురెడ్డి,శ్రావణ్ కుమార్ రెడ్డి,శ్రీలత, మంజునాథ్ రెడ్డి, సతీష్ రెడ్డి,తిరుమల రెడ్డిపల్లె గ్రామ మహా గణపతి ని రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వల్లాల శ్రీధర్ వి రాజు కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. తదితరులు పూజా కార్యక్రమంలో సాఫ్ట్ వేర్లు శేఖర్, హరీష్ భరత్,ఏపీ ఆర్ టీసీ డిపో మేనేజర్ లక్ష్మి నారాయణ, టీచర్ షరీఫ్, అలీషా,చక్రి, పోలీస్ శ్రీనివాస్,గణేష్, శ్రీహరి, ప్రతాప్, భాస్కర్, శ్రీధర్ అనిల్, ముబారక్, కౌసిక్,కార్తిక్ రెడ్డి,ఉదయ్, రెడ్డి రామయ్య, వల్లాల దర్శన్, ప్రత్యూష్, యస్వంత్,జుబేర్ టి ఆర్ పి యువత పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా రోడ్డు నిర్మాణం



**మైదుకూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

వినాయక చవితి పండగ రోజున 20 సంవత్సరాలు నాటి కల నెరవేర్చిన మన ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్, మైదుకూరు మున్సిపాలిటీలో 18 వ వార్డు నందు కనీసం దారి లేక అవస్థలు పడుతుంటే 18 వ వార్డు ఇన్చార్జి ధనపాల రవి మరియు తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోగా ఎమ్మెల్యే స్పందించి మున్సిపాలిటీ వారిని ఆదేశించగా మున్సిపాలిటీ వారు యుద్ధ ప్రాతిపదికన రోడ్డు వేయడం జరిగింది కాలనీ వాళ్లు మరియు వార్డు ఇంచార్జ్ ధనపాల రవి తెలుగుదేశం నాయకులు బూతు ఇంచార్జీలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విధి నిర్వహణలో విద్యుత్ శాఖ పనితీరు భేష్.

**తంబళ్లపల్లె ఆగస్టు 28 ప్రభాతవార్త :**



గత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తంబళ్లపల్లె విద్యుత్ శాఖ సెక్షన్లో ఉద్యోగుల పనితీరుపై అవార్డుల రావడం ప్రశంసనీయమని డి ఈ గంగాధరం కొనియాడారు. గురువారం ఆయన గణేష్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అన్నదానం చేపట్టారు. అనంతరం తంబళ్లపల్లెలో విద్యుత్ సబ్ స్టేషన్ తనిఖీ చేసి విద్యుత్ సరఫరాపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యుత్ లైన్లో సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఆయన వెంట ఏడి గోవిందరెడ్డి, ఏఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషు బాబు, లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్లు శంకర, అప్పి రెడ్డి, నాగేంద్ర, ఇంతియాజ్, రియాజ్, గణేష్ యూత్ వెంకటేష్, భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

## పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు



**వేంపల్లి: ఆగస్టు 28 (ప్రభాత వార్త):**

పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు, ప్రతిబింబాలు అని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వేంపల్లి లో పాతపేటలో, కాలేజీ రోడ్డులో ,వడ్డెర వీధి లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో పూజా కార్యక్రమాల్లో తులసి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మనుషుల మధ్య అనుబంధాలు, అనురాగాలు , అభిమానాలు పంచడంలో, పెంచడంలో పండుగలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అన్నారు. హిందువుల పండుగల్లో వినాయక చవితి అతి ప్రధానమైన పండుగని , జాతి సమైక్యతను కాపాడడంలో వినాయక చవితి ప్రముఖ పాత్ర వహించిందని తులసి రెడ్డి అన్నారు. పూజా కార్యక్రమంలో వైకాపా నాయకులు రవికుమార్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి , సుధాకర్, శేషాద్రి,కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్ రెడ్డి , రామకృష్ణ , వెంకటేశు, ఉత్తన్న, వేమయ్య , నాగరాజు, రమణ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో ప్రజలకు పనికి వచ్చేలా సంస్కరణలు

**రాజంపేట ఆగస్టు28, ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపట్టే సంస్కరణలు ప్రజల సంక్షేమానికి, జీవనానికి ఉపయోగపడేలా, కష్టాలు తెచ్చేలా ఉండకూడదని సిపిఎం, సిపిఐ నేతలు పేర్కొన్నారు. బషీర్ బాగ్ కాల్పులలో అమరవీరులైన వారికి గురువారం నివాళులర్పించారు.విద్యుత్ సంస్కరణలతో ప్రజల సొమ్మును అదానికి దోచుపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలి అన్నారు. ప్రజలకు పెను భారంగా మారిన ఆర్థికసంస్కరణలు డిస్కం సంస్థలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరం ఆగస్టు 28న ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉంటూ విద్యుత్ సంస్కరణలు తీసుకొని వస్తే అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి కమ్యూనిస్టు పార్టీ పిలుపు ఇవ్వడంతో లక్ష మందికి పైగా విద్యుత్ పోరాటంలో పాల్గొని రామకృష్ణ ,విష్ణువర్ధన్ బాల స్వామి లు పోలీసుల తూటాలకు అసువులు బాసిన అమరవీరులను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అదే ఉద్యమ స్ఫూర్తితో మరలా ప్రజలపై భారాలు విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, సిపిఎం జిల్లా నాయకులు రవికుమార్ , సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ. సికిందర్, సిపిఐ సిపిఎం నాయకులు నాగేశ్వరావు, బాలాజీ రమణ సుబ్రహ్మణ్యం,రమణ. రాముడు పెంచలయ్య రాఘవ, రామకృష్ణ, లింగన్న ,రామాంజనేయులు ,దినేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మదనపల్లె క్రైమ్, ఆగష్టు 28 ప్రభాతవార్త.**

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు. మండలంలోని కొత్తవారిపల్లి సమీపంలోని నాలుగు లైన్ల రోడ్డులో సుమారు 35 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం లో వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు గుర్తించి మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి ఆచూకీ కోసం పోలీసులు విచారణ చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**రామాపురం ఆగస్టు28. ప్రభాతవార్త:**

చిత్తూరు కర్నూలు40వ జాతీయ రహదారి మండల పరిధిలోని ప్రేమాలయం సమీపంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ముద్దనూరు మహేష్ (25) యువకుడు అక్కడికక్కడే దుర్మరణం పాలైనట్టు తెలిపారు పోలీసుల వివరాలు మేరకు మండలంలోని చిట్లూరు పంచాయతీ దళిత దళిత వాడకు చెందిన మహేష్ రాయచోటి లో పనిచేసుకుంటూ రాయచోట్ల నివాసం ఉంటున్నాడు వినాయక చవితి పండుగ గ్రామంలో వినాయక విగ్రహం ఉంచడానికి కమిటీల సభ్యుడిగా సాయంత్రం ఊరికి వచ్చి వినాయక విగ్రహం నిలబెట్టడానికి ఏర్పాట్లు చూసుకొని తిరిగి టు వీలర్ లో రాయచోటికి వెళుతుండగా టోల్గేట్ దాటుకున్న తర్వాత ప్రేమాలయం వద్ద గుర్తుతెలియవాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు పోస్టుమార్టం నిమిత్తం మృదేహాన్ని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు మృతునికి భార్య ఒక కుమార్తె తల్లిదండ్రులు అక్క ఉన్నారు మహేష్ మహేష్ మరణ వార్త బుధవారం ఉదయం గ్రామంలో దావాలంగా వ్యాపించడంతో రాత్రి వరకు వినాయక విగ్రహం ఉత్సవాలు ఏర్పాటు చూసుకున్న వ్యక్తి ఉదయం మరణ వార్తతెలియడంతో బంధువులు స్నేహితులు గ్రామస్తులు శోభసముద్రంలో మునిగిపోయారు తల్లి దండ్రులను భార్యను ఓదార్చడం బంధువులు గ్రామస్తుల నుండి కావడం లేదు

## యూరియా అక్రమ నిల్వలు ఉంటే కఠిన చర్యలు

**కేవీపల్లె , ఆగస్టు 28 ప్రభాతవార్త :**

ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎరువుల దుకాణాలు నిర్వహించాలి, యూరియా అక్రమ నిల్వలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ బాబు మోసెస్ అన్నారు. గురువారం మండలంలోని గర్నిమిట్టలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యూరియా కొరత దృష్టిలో పెట్టుకుని యూరియా అక్రమంగా నిల్వ ఉంచిన, ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు అమ్మినా డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులకు సంబంధించి అమ్మిన రికార్డులు పరిశీలించారు. రైతులు 25 శాతం నానో యూరియాను ఉపయోగించిన, సేంద్రియ పద్ధతులు పాటించిన యూరియా కొరత అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీ ఎ. యుగంధర్, వ్యవసాయాధికారిణి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



**సిద్ధవటం ఆగస్టు 28 ప్రభాతవార్త :**

సిద్దవటం పెన్నానది హై లెవల్ వంతెన వద్ద గురువారం సిద్దవటం తహసిల్దార్ ఆకుల తిరుమల బాబు ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సిద్ధవటం, ఒంటిమిట్ట, అట్లూరు, చిన్నచౌక్, బద్వేల్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలను సిద్ధవటం హై లెవెల్ వంతెన వద్ద నిమజ్జనం చేసే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భాగంగా సిద్ధవటం మండలంలో 110 వినాయకుని విగ్రహాలు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామన్నారు. శుక్ర, శని, ఆది, సోమ, మంగ్ల, 5 రోజులు నిమజ్జన కార్యక్రమానికి తగు ఏర్పాటు చేశామన్నారు. వినాయకుని నిమజ్జనానికి 2 క్రేన్లు, జేసిబి యంత్రాల సహాయంతో నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాటు చేశారు. మండల అధికారుల సమిష్టి కృషితో పనులు జరుగుతున్నాయని భాకరాపేట, మాధవరం, ఒంటిమిట్ట, కడప నుండి వచ్చే వినాయకుని విగ్రహాలను మూలపల్లె క్రాస్ రోడ్ వద్ద వాహనాలు నిలుపుదల చేసి వివరాలు సేకరించిన తర్వాత నిమజ్జనానికి పంపిస్తామన్నారు. బద్వేల్ వైపు నుండి వచ్చే వినాయకుని విగ్రహాలను, బీసీ బాలికల హాస్టల్ వద్ద నిలుపుదల చేసి పూర్తి వివరాలు సేకరించిన తర్వాత నిమజ్జనానికి పంపించడం జరుగుతుందన్నారు. రాత్రి వేళలో నిమజ్జనం జరిగే విధంగా విద్యుత్ సౌకర్యం ఏర్పాట్లు చేశామని పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఈఈ నాగేశ్వరావు, డిఈ షేక్ షావలి, ట్రాన్స్కో ఏడిఏ, ఈవోపిఆర్డి మెహతాబ్ యాస్మిన్, విద్యుత్ అధికారులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## బద్వేలును నియోజకవర్గాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలి



**బద్వేలు అర్బన్, ఆగస్టు 28, (ప్రభాత వార్త):**

బద్వేలు నియోజకవర్గాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలని బద్వేలు నియోజకవర్గ పరిరక్షణ సమితి అధ్యక్షులు చలపాటి రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు చారిత్రకంగా జిల్లాతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. రాజంపేటలో చేర్చరాదని డిమాండ్ చేశారు. పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధికి అవకాశం, ప్రజాభిప్రాయం అనే మూడు అంశాల ఆధారంగా నియోజకవర్గాన్ని రాజంపేట జిల్లాలో చేర్చేందుకు కుదరదని పేర్కొన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం వీరశేఖర్ మాట్లాడుతూ రాజంపేట రెవెన్యూ డివిజన్ వద్దని పోరాటం చేసి బద్వేలు రెవెన్యూడివిజన్ను సాధించుకున్నామని పేర్కొన్నారు. ఇప్పుడు రాజంపేట జిలాల్లో చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సభలో బ్రహ్మం జిల్లా సాధన కమిటి నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, పల్లిపోగు నాగేశం, బాలు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ..



**ఖాజీపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండల పరిధిలోని నాగసానిపల్లి మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల నందు కన్నెబోయిన ఓబన్న గారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఓబులేసు యశోదలు పిల్లలందరికీ నోట్ పుస్తకాలు, పెన్నులు, క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందించటం ఆనందకరంగా ఉందనీ విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు వీరనారాయణ, శ్రీలత, గ్రామ నాయకులు సుధాకర్, నాగరాజు, సూర్య నారాయణ, ఎన్వీయస్ ,ప్రసాద్, సిద్దం సూరయ్య, గురుడు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా కొలువుదీరిన గణనాథుడు

**సంబేపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త**



సంబేపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వాడవాడలా గణ నాథుడు కొలువుదిరాడు. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాలలో వినాయకఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలని ఏర్పాటు చేసి పూజలు అభిషేకాలు నిర్వహించారు. వినాయక విగ్రహాల వద్ద రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలో తో అలంకరణ చేసి ఉదయం నుండి వినాయక విగ్రహాల వద్దభక్తులు విశేషంగా పాల్గొని వేద పండితులచే మంత్రోచ్చనులతో స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వినాయక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు స్వామి వారి ఆశీస్సులతో అష్ట ఐశ్వర్య ఆరోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

## నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి



**దువ్వూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వినాయక విగ్రహాలను శుక్ర, ఆదివారాల్లో భక్తులు నిమజ్జన కార్యక్రమాలు పెట్టుకున్నారని వారికి కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎస్ఐ వినోద్ కుమార్ లు తెలిపారు. మండలంలో ఇడమడక, రామ్ సాయి నగర్, భీమునిపాడు, చల్లాబసాయి పల్లె, తెలుగుగంగా రిజర్వాయర్ వద్ద వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. ఎవరు కూడా నీటిలో దిగరాదని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయా ప్రదేశాల్లో బారికేడ్ లు, విద్యుత్ దీపాలను కూడా ఏర్పాటు చేసినట్టు తహసిల్దార్, ఎస్ఐలు తెలిపారు.

## సీఎంఓ గ్రీవెన్స్‌కు తప్పుడు సమాచారం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఎల్ వెంకటేష్

**పీలేరు ఆగస్టు 28 ప్రభాతవార్త:**

సీఎంఒ గ్రీవెన్స్ కు పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ తప్పుడు సమాచారం ఇచ్చారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ అన్నారు. గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ మే నెల లో అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని పీలేరు పోలీసులు పట్టుకుని రెవెన్యూ అధికారులకు తెలియకుండా వదిలేశారని ఆరోపించారు. ఈ సంఘటనపై ప్రశ్నించినందుకు తనపై అక్రమ కేసు బనాయించారని తెలిపారు. ఈ సంఘటనలపై జిల్లా కలెక్టరు, పౌరసరఫరాలశాఖ మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర మంత్రి వర్యులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారులకు విచారణ జరపాలని ఆదేశాలు వచ్చినా, ఎటువంటి విచారణ జరపకుండా. సీఐకే విచారణ అధికారిగా ఇచ్చారన్నారు. తప్పచేసిన అధికారే విచారణ జరిపినట్లు సీఎంవోకు తప్పుడు నివేదిక ఇచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సీపీఐ నాయకలు నరసింహులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల పరిశీలన

**రామసముద్రం ఆగస్టు28 ప్రభాతవార్త**



మండలలోని ప్రతి గ్రామంలోని వినాయక మండపాలను రామసముద్రం మండలం ఎస్సై డి. రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పరిశీలించారు. ఎస్సై పోలీస్ సిబ్బంది వీరితో మాట్లాడుతూ డీజేలకి అనుమతి లేదని రాజకీయ పాటలకు అనుమతి లేదని. రాత్రి 10 తరువాత స్పీకర్ లను వాడరాదని . మండపం వద్ద అసభ్య నృత్య ప్రదర్శన ఉండకూడదని మద్యంసేవించి మండపాలు వద్ద గొడవలుపెట్టుకోరాదని భక్తి పారవశ్యం తో వినాయక చవితి పండుగను హిందూ సాంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలని,చెడు పద్ధతుల కు దూరం గా ఉండాలన్నారు. వేడుకలు జరిగే గ్రామాల్లోని పెద్దలు, యువకులు, కమిటీ సభ్యులు బాద్యత తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డి. రమేష్ బాబు, ఏ ఎస్ ఐ హిమచలపతి, లోకేష్, కిరణ్ కుమార్, శ్రీనివాసులు,కిరణ్ యాదవ్, బాషా, కిరణ్ యాదవ్ బాలాజీ, సురేంద్ర యాదవ్, పురుషోత్తం, రాఘవ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

**కలికిరి, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

మండలంలోని ముర్రేవాండ్లపల్లె, రామాపురం, మర్రికుంటపల్లె, వీరవాండ్లపల్లె, ఇంకా పలు గ్రామాల్లో గురువారం వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. వినాయక చవితి సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో యువకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వినాయక స్వామి విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కలికిరి సీఐ అనిల్‌కుమార్ పర్యవేక్షించి విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించారు. నిమజ్జన కార్యక్రమంలో తమ సిబ్బంది బందోబస్తు నియమించి గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టారు. ముర్రేవాండ్లపల్లె, రామాపురం గ్రామాల్లో కానిస్టేబుళ్లు విజయ్, బాదూషావలీ, వీరవాండ్లపల్లెలో కానిస్టేబులు వెంకటరమణ, హోంగార్డులు బందోబస్తు నిర్వహించారు.



## వన్‌టౌన్ సీఐగా తిమ్మారెడ్డి బాధ్యతలు స్వీకరణ

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐగా గురువారం తిమ్మారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మట్కా, జూదం పూర్తిగా అణచివేస్తామని అరాచక శక్తుల భరతం పడతామని సామాన్య ప్రజలకు రక్షణ కల్పిస్తామన్నారు. వినాయక ఉత్సవాలు ప్రజలు సామరస్యంగా జరుపుకోవాలని అన్ని మతాలకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా జరుపుకొని వినాయకుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

### భూ తగాదా విషయమై విషం తాగి

## మహిళ ఆత్మహత్యాయత్నం

**రామసముద్రం ఆగస్టు 28ప్రభాతవార్త**

భూ తగాదా విషయమై మహిళ విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని బలిజపల్లెలో గురువారం చోటు చేసుకుంది. బాధిత మహిళ వివరాలమేరకు మదనపల్లె మండలం, కొత్తవారిపల్లె గ్రామం, గాజులవారిపల్లెలో ఉంటున్న కృష్ణప్ప కుమార్తె మంజుల (33)కు, రామసముద్రం మండలం, బలిజిపల్లెలో రెండు ఎకరాలకు పైగా తండ్రి పేరుతో వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిని తన పెద్ద నాన్న గజ్జల వెంకటరమణ కబ్జాచేసి స్వాధీనంలో ఉంచుకొన్నారని ఆరోపిస్తోంది.. తన తండ్రి పేరుతో ఉన్న భూమిని తనకు ఉన్న భాగం సర్వే చేసి ఇవ్వాలని ఏడాదన్నర కాలంగా పలు మార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు, తహశీల్దార్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. గురువారం భూ సర్వే చేయడానికి రెవిన్యూ అధికారులు వివాదాస్పద భూ మి వద్దకు చేరుకున్నా రు.అయితే ఈ భూమి పై కోర్టులో కేసు నడుస్తోందని ,అందువల్ల భూమి సర్వే చేయడానికి వీలు లేదని భూమి కి సంబంధించిన మరో వర్గం వారు రెవిన్యూ అధికారులకు చెప్పడంతో చేసేది లేక రెవిన్యూ అధికారులు వెనుతిరిగారు. దీనితో తనకు ఇక న్యాయం జరగదని భావించిన బాధిత మహిళ అధికారుల సమక్షంలో విషం తాగి ఆత్మహత్యకు యత్నించగా కుటుంబీకులు ఆమెను వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఇంచార్జ్ తాసిల్దారుగా మనోహర్ రెడ్డి

**రాజుపాలెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



మండల ఇంచార్జ్ రెవెన్యూ అధికారిగా జే.మనోహర్ రెడ్డి గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న మనోహర్ రెడ్డి ఇంచార్జి బాధ్యతలను తీసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా సమస్యల పట్ల స్పందించి వాటిని పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తానని తెలిపారు.

## అందరికీ విద్యను అందించడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశం



ఉల్లాస్ ఉద్దేశాన్ని తెలుపుతున్న ప్రత్యేక అధికారి.

**చిట్వేలి, ఆగస్టు 29,ప్రభాతవార్త:**

వయోజనులందరికీ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన గొప్ప కార్యక్రమం ఉల్లాస్ అని మండల ఏవో పద్మభూషణ్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీవో సభా భవనంలో ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ 15 సంవత్సరాలు పైబడి విద్యకు దూరమైన వయోజనులందరికీ అక్షరాస్యత అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దేశ ప్రగతి సాధించడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియపరిచారు. ఈ జాతీయ విద్యా విధానం 2022 నుంచి 2027 వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసుంధరమ్మ,వెలుగు పిఒ చంద్రకళ, అధికారులు, ఉపాధి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !

**అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది.** ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి.

ఎందుకిలా?... డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

✦ అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.

✦ వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.

✦ వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..** బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చు.

**గీన్ టీ.....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా ...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే కొవ్వుతో పాటు దావడ, గడ్డం కింద పేరుకున్న అనవసర కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్ల కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో...** 1. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్‌నూ తగ్గించరకోవచ్చు. 2. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది.

**CHANGE OF NAME**

I, BORANNAGARI VEERAIAH (OLD NAME), S/O. VEERAIAH BORANNAGARI, E-204, VERTEXTPLEASENT, BRUNDAVANA COLONY, NIZAMPET ROAD, KUKATAPALLY, HYDERABAD, TELANGANA, 500085. HERE DECLARE THAT I HAVE CHANGED MY NAME AS VEERU YADAV BORRANNAGARI (NEW NAME), S/O VEERAIAH BORANNAGARI.

# భక్తుల కోలాటాల నడుమ మండపాల్లో కొలువైన గణనాథుడు



మైదుకూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల పరిధిలో భక్తుల కోలాటాల నడుమ మండపాలలో కొలువైన గణనాథుడు, యువత, పెద్దలు, వాహనాల ద్వారా పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో ఈ సంవత్సరంలో విగ్రహాలను పట్టణ గ్రామ ప్రాంతాలలో వాడ వాడన భక్తులు శివ పార్వతి కుమారుడైన వినాయకుని మండపాల్లో పెట్టి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పిల్లలు, పెద్దలు, బుధవారం ఉదయాన్నే గణపతి పప్పా మోరియా అంటూ పిల్లలు కేరింతలతో పూజారులు పూజలు మొదలుపెట్టి గణపతి పూజ చేశారు. అంతేకాకుండా భక్తులు అధిక సంఖ్యలో ఈసారి అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. సాయంత్రం కోలాటాలు, భజనలు, భక్తి పాటలతో భక్తులను మైమరిపించారు. పట్టణంలో 71 వీధులు ఉండగా వీధి వీధినా వినాయకుని మండపాలలో నిలబెట్టి భక్తిని చాటుకున్నారు. వినాయక చవితి పండుగ పురస్కరించుకొని హిందూ బంధువులు పట్టణ గ్రామ లలో ఉత్సవ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని ముందు జాగ్రత్తల చర్యలతో మైదుకూరు డివిజనల్ డిఎస్పి ఆఫీసులో డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, సీఐ రమణారెడ్డి, ఎస్సై చిరంజీవులు, హిందూ ఐక్యవేదిక సభ్యుల వెంకటేశ్వర్లు, తదితరులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో ఉత్సవ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొనేలా చేసి మండపాలలో భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణం కొనసాగేలా పెద్దలు పలు సూచనలు చేశారు. వినాయకుని మండపాల్లో పూజలు భక్తిశ్రద్ధలతో కొనసాగించి భక్తి పాటలతో గణనాథుని ఆశీస్సులు పొందాలని అలాగే నిమగ్నం చేసే వరకు కమిటీ సభ్యులు బాధ్యతగా ఉండి ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా మండపాలను పోలీసులు సందర్శిస్తూ యువతకు పెద్దలకు భక్తులకు పలు సూచనలు చేయడంతో ఈసారి అధికంగా వినాయకుని విగ్రహాలు పూజించడం జరిగింది. వినాయకుని నిమగ్నం రోజు కూడా హిందూ ఐక్యవేదిక సభ్యుల సమాచారంతో సమన్వయంతో అందరు సమూహంగా బయలుదేరి నిమగ్నం చేయాలని కూడా నిర్ణయించినట్లు సమాచారం. కొందరు బేస్తవారం వినాయకుని నిమజ్జనానికి తీసుకెళ్లారు. మరి కొంతమంది రేపు శుక్రవారం నిమజ్జనానికి పోలీసులు ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేసినట్టు తెలిపారు. పట్టణంలోని స్థానిక పాత ఊరులో శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి వద్ద వినాయక ఉత్సవాలలో భాగంగా లడ్డు వేలంపాట నిర్వహించిన నిర్వాహకులు. వేలంపాటలో రూ 2,60,000 శీలం మిద్దె వాళ్ల లక్ష్మీనారాయణ భారత్ థియేటర్ కుమారుడు పవన్ దక్కించుకున్నారు.

## గణనాధులకు ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు ఆగస్టు 27 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్ ఖాదర బాద్ పరిసర ప్రాంతాలలో నెలకొల్పిన వినాయక మండపాలను కొత్తపల్లి మాజీ సర్పంచ్ మల్లెల ఉమారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ప్రజలంతా ఆ గణనాథుని పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ నూర్‌భాషా డి నాయక్ ఎస్ సుబ్బరాయుడు బి కుల్లాయప్ప ఎం దేవేంద్ర ఎస్ అక్బర్ బాషా పెట్ల సుబ్బయ్య జెర్రీ సుబ్బరాయుడు పూసా ఓబులేసు గురు భాస్కర్ సుధాకర్ శేఖర్ నాగార్జున పాల్గొన్నారు.

## పత్తి పంటలో గులాబీ రంగు ఉధృతిని అరికడితేనే అధిక ఉత్పత్తి సాధ్యం



ముద్దనూరు.ఆగస్టు28. ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఒంటి గారి పల్లె గ్రామంలో గురువారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పత్తి, ఇతర పంటలను పరిశీలించి పత్తి పంటలో గులాబీ రంగు పురుగుల ఉధృతిని నివారిస్తేనే అధిక దిగుబడులు పొందవచ్చునని గులాబీ రంగు పురుగుల ఉధృతి నివారణకు తగులు సూచనలు సలహాలు చేశారు. అనంతరం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పంటలలో సూక్ష్మదాసు లోపం అధికంగా ఉందని వాటికి తగు నివారణ చర్యలను రైతులకు సూచించారు. వామి కొండ రిజర్వాయర్ సమీపంలోని పంట పొలాలు అధిక నీటి శాతం ఉండడం వలన పంటలలో మొలక శాతం తగ్గి అధిక నష్టం వాటిల్లుతుందని రైతులు వ్యవసాయ అధికారికి సూచించగా, ఏవో సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు యస్.లక్ష్మీ సింధూర, వై.సుదర్శన్ రెడ్డి,వై.రమణారెడ్డి, తదితర రైతు పాల్గొన్నారు.

## కొలువుదీరిన గణనాధులు

గాలివీడు, ఆగస్టు 28(ప్రభాతవార్త):



భక్త కోటిని దీవించేందుకు బొజ్జ గణపయ్య తరలివచ్చాడు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మండపాల్లో కొలువుదీరి అభయమిస్తున్నాడు. గాలివీడు పట్టణంలోని బస్టాండ్, హైస్కూల్, గేటు నాలుగు రోడ్ల కూడలి, పక్కిరెడ్డి గారిపల్లి ప్రాంతాలతో పాటు నూలివీడు, అరవీడు, వెలిగల్లు, గోరాన్‌చెరువు, గొట్టివీడు, బోరెడ్డిగారిపల్లి గ్రామాల్లో భారీ వినాయకులను ఏర్పాటు చేశారు. వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి మండపాల్లో కొలువైవున్న గణనాధులను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. విభిన్న ఆకృతులతో రూపొందించిన వైవిధ్యభరితమైన విగ్రహమూర్తులు నిత్యపూజలు అందుకుంటున్నాయి. మండలంలో వినాయకచవితి సంబరాలు బుధవారం మొదలయ్యాయి. జైజై గణేశా.. జయములివ్వు గణేశా అంటూ వాడవాడలా వినాయకుడి పాటలు, శ్లోకాలు మార్మోగుతున్నాయి. మండపాల వద్ద భక్తుల సందడి హోరెత్తుతోంది.

## కొలువు దీరిన గణనాథులు

ముద్దనూరు. ఆగస్టు28. ప్రభాతవార్త:



మండల పరిధిలోని పట్టణం, గ్రామాలలో వినాయకుని ప్రతిమలను బుధవారం వినాయక చవితి సందర్భంగా మండపాలలో కొలువు తీర్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం స్థానిక పట్టణంలోని సాయిబాబా రోడ్డుకు వెళ్లే దారిన వెలసిన వినాయకుని మండపాన స్వామివారి సన్నిధిలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు ఇంటర్వ్యూలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:

స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు 30వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు జయరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంగ్లీషు, గణితం, సివిల్ ఇంజనీరింగ్, మెటలర్జీ అండ్ మెటీరియల్ టెక్నాలజీ, యోగ ఇన్‌స్ట్రక్టర్ కొరకు అభ్యర్థులు రావాలని, ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులు సివిల్ ఇంజనీరింగ్ మరియు మెటలర్జీ అండ్ మెటీరియల్ టెక్నాలజీలో అభ్యర్థులు ప్రదమ శ్రేణిలో ఎంటెక్ డిగ్రీ కలిగి ఉండవలెను. ఇంగ్లీష్ మరియు గణిత శాస్త్రం కొరకు అభ్యర్థులు మాస్టర్ డిగ్రీ కలిగి ఉండాలని పిహెచ్ డి, నెట్, స్లెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని, యోగ ఇన్స్ట్రక్టర్కు యోగలో ఎంఎస్సీ లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ యోగా అభ్యర్థులు అర్హులని వివరించారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు ఒక సిట్ జిరాక్స్ కాపీలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కళాశాల తెలిపారు. అర్హతలు మరి యు ఇతర వివర ముల కొరకు యోగి వేమన యూనివర్సిటీ వెబ్ సైటులో నోటిఫికేషన్‌ను చూడాలని సూచించారు.

## వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ ఉమైర్

కడప కార్పొరేషన్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ ఉమైర్ ను నియమించారు. ఈ మేరకు గురువారం పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షేక్ ఉమైర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానని చెప్పారు. గతంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు చెప్పారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కూడా తెలిపారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్ బి.అంజాద్ భాష, కడప మేయర్ కే.సురేష్ బాబులతో పాటుగా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన డి.ఎస్.పి

పెద్దమండెం ఆగస్టు 28 ప్రభాతవార్త



పెద్దమండం పోలీస్ స్టేషన్‌ను గురువారం డిఎస్పి మహీంద్రా సిఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు. మండలంలో పరిస్థితులను విచారించారు వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్లకు సూచించారు నిమర్జనం సాఫీగా జరిగేటట్లు చూడాలన్నారు అలాగే రాత్రి వేళల్లో గస్తీని సక్రమంగా నిర్వహించాలన్నారు రాత్రుల్లో దొంగతనాలు అధికంగా ఉన్నాయని వాటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు మండలంలో ఎలాంటి నేరాలను జరగకుండా అరికట్టాలని అన్నారు సమస్యల కోసం వచ్చిన ప్రజలకు సమస్యలను సత్వరమే పరిష్కరించి పంపాలనరు.

## అన్నీ తామై అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :



అమ్మానాన్న వృద్ధాశ్రమం నందు పోలు పాపులమ్మ(100) అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు రాకపోవడంతో ఆశ్రమం నిర్వాహకులు ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌం డేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అహమ్మద్ హుస్సేన్,ఈశ్వర్,కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## తంబళ్లపల్లెలో బిజెపిని బలోపేతం చేద్దాం

తంబళ్లపల్లె ఆగస్టు 28 ప్రభాతవార్త ః



మండలంలో బిజెపిని బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని బిజెపి నాయకుడు గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి పిలుపునిచ్చారు. భవిష్యత్తులో బిజెపి కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పతిష్టతకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమణ, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, యుగంధర్, సుబ్బయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లయ్య కొండ అభివృద్ధికి సహకరించండి.

తంబళ్లపల్లె ఆగస్టు 28 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధితో పాటు స్వామివారి ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా రాబోయే నూతన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు తో బాటు ప్రతి ఒక్కరు సహకరించాలని దేవాదాయ శాఖ కమిషనర్ పి విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆయన మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి కొండకు వస్తున్న భక్తుల సౌకర్యాలు, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఈవో మునిరాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండ కిట్టలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. అనంతరం మల్లయ్య కొండ నూతన ఆలయ కమిటీ చైర్మన్ గిరి కోసం ముగ్గురు విడివిడిగా కమిషనర్ కు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దరఖాస్తులు పరిశీలన అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ఎంపిక త్వరలో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిట్టమడి వీధిలో మట్టి గణపతికి ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం వలన అపార్థాలు అధికంగా వున్నాయని పలువురు పర్యావరణ వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి ఇంట్లో మట్టి గణపతినే పూజించాలని మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన నేపథ్యంలో ప్రొద్దుటూరు పట్టణం మిట్టమడి 8వ వీధిలో శ్రీ వరసిద్ధివినాయక ఉత్సవ కమిటీ యువ తరంగం వారు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. అదేవిదంగా తొలి రోజు చిన్న పిల్లలకు ఫ్యాన్సీ డ్రస్ కాంపిటీషన్, రెండవ రోజు టౌన్ లెవల్ క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. దాదాపు 10 స్కూల్స్ పాల్గొన్న ఈ క్విజ్ విజయవంతమైంది.

## కృష్ణా జలాలను చెరువులకు నింపాలి



ముద్దనూరు.ఆగస్టు28. ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్చుచర్ల, పెనికలపాడు గ్రామాల చెరువులకు గండికోట జలాలను గాలేరు నగరి ప్రధాన కాలువ నుంచి చెరువులకు నీటిని నింపడం వలన రాజు గురువాయ పల్లె, నొస్సం వారి పల్లె, చిలమకూరు పరిసర గ్రామాల పంట పొలాలు కు ఉపయోగకరంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, కిసాన్ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు గ్రామంలో రైతు రైతులతో సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నప్పటికీ సకాలంలో వర్షాలు లేకపోవడంతో రైతులు అరకొర పంటలే సాగు చేశారని, చెరువులలో సాగునీరు ఉంటే పూర్తిస్థాయిలో పంటలు సాగు చేయవచ్చునని అన్నారు. గ్రామాలలో త్రాగునీరు కూడా సమృద్ధిగా ఉంటుందని వివరించారు. ప్రభుత్వం స్పందించి చెరువులకు తాగునీరు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సి రఘునాథరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా మాజీ నాయకులు ఓబయ్య, ఏసన్న, గ్రామ రైతులు, రామ శివారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

గాలివీడు, ఆగస్టు 28(ప్రభాతవార్త):



విజిలెన్స్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో మండల వ్యవసాయాధికారిణి గౌతమితో కలిసి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. సంబంధిత దుకాణాలలో సరుకు వ్యత్యాసాలు లేవని పై తనిఖీలలో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరుగుతున్న పురుగుమందులను గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. తనిఖీలలో విజిలెన్స్ అధికారులు, సంబంధిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ అందరు కూడా ఎంఆర్‌పీ రేటులకే ఎరువులు అమ్మాలని తెలియజేయడం జరిగిందని అంతేకాకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎరువుల అక్రమ వ్యాపారంపై నిఘా ఉంచామని, తనిఖీలలో పట్టుబడిన వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



కడప కార్పొరేషన్ ఆగస్టు 28 ప్రభాతవార్త:

బుధవారం కడపలోని విజయదుర్గ కాలనీలోని 4వ రోడ్డులో శ్రీవరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని 23వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పూజలు నిర్వహించారు. విజయ దుర్గా దేవి ఆలయం వ్యవస్థాపకులు దుర్గా మల్లికార్జున రావు, దుర్గాప్రసాద్ లు విగ్నేశ్వరుని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందు నాగరాజు, ఆర్ సుధాకర్, ఏసీ కొండారెడ్డి, పల్లా రాధాకృష్ణ, సిఆర్ఐ సునీల్ జయంత్, సంగినాదం ఆంజనేయులు, రామయ్య చిట్ ఫండ్స్ అధినేత రమేష్, రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తిమ్మారెడ్డి సాంబశివరెడ్డి, సుబ్బన్న, గుత్తి వేణు, రఘునాథ్ నాయుడు, విజయదుర్గా కాలనీ వాసుల ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 28ప్రభాతవార్త:



పట్టణంలోని మల్ల కత్తువ వద్ద వినాయకుడి నిమజ్జనానికి పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ తన సొంత నిధులతో పోలీస్ వారి సహకారంతో సర్వం సిద్ధం చేస్తున్నారు. పోరుమామిళ్ల తదితర ప్రాంతాల నుండి వేలాది వినాయకుడి విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు మల్లకత్తవలో ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా జెసిపితో కంపచెట్లు తొలగించి అక్కడ లైటింగ్ ఏర్పాట్లు క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసేందుకు ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని కార్యక్రమాలు దగ్గరుండి సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లికార్జున, మాజీ ఉపసర్పంచ్ షరీఫ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకి వినతి



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త:

స్థానిక నెహ్రూ రోడ్డు లో ఉన్న ప్రొద్దుటూరు శాసనసభ్యుని కార్యాలయంలో బుధవారం 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి సమక్షంలో శాసనసభ్యులు వరదరాజుల రెడ్డికి పాత పెన్షన్ సాధన కోసం మెమో నెంబర్ 57 అమలు గూర్చి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యపై తప్పకుండా ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రికి తన తరుపున లేఖ రాస్తానని 2003 ఉద్యోగులకు న్యాయమైన పాతపెన్షన్ సాధనకు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, రామిరెడ్డి, రిజ్వాన్ అలీ, పీరయ్య, ఉమామహేశ్వర్ రెడ్డి, షరీఫ్, చంద్రకళ, సునీత, సంజీవరాయుడు, మధు, గంగాధర్, కురుకూటి సుధాకర్ పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించి అతికారి క్రిష్ణ

సిద్ధవటం ఆగస్టు 28 ప్రభాతవార్త:



మండలం పెద్దపల్లి పంచాయతీలో వినాయకుని ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామస్థులు, యువత ఆహ్వానం మేరకు గురువారం రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు స్వాగతం పలికారు. అనంతరం వినాయక విగ్రహాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అతికారి క్రిష్ణకి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామ చంద్రయ్య, సీనియర్ తెలుగుదేశం నాయకుడు కాడే చెంచయ్య నాయుడు,అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, దేరంగుల శ్రీకాంత్, అవ్వరు రవిశంకర్ వినోద్, సుధీర్, నాగిపోగు రామయ్య, పుల్లయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక చవితి వేడుకలు



బద్వేల్ అర్బన్ ఆగస్టు 28 ప్రభాతవార్త :

వినాయక చవితి పురస్కరించుకొని సిద్ధవటం రోడ్డు ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో వెలసిన శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతురాజు కృష్ణయ్య,, సెక్రటరీ ఆకుల రమణ, ట్రెజరర్ గండికోట శివ కుమార్ (ఆడిటర్) మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విశేష పూజలను నిర్వహించడం జరిగింది. సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్ నుండి వినాయకుని పంచలోహ విగ్రహంతో పురవీధులలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ మెరమని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, సునీల్ కుమార్, గణమంతు శివ, ఆవుల నరసయ్య, గుర్రంపాటి కృష్ణారెడ్డి, పిచ్చయ్య, వెంకటరమణ పలువురు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తాం..

వేంపల్లె: ఆగస్టు 28 (ప్రభాత వార్త):



మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తామని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం మైనారిటీ సెల్ మాజీ కార్యదర్శి షబ్బీర్ ఆధ్వర్యంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు బిటెక్ రవిని కలిశారు. అనంతరం బిటెక్ రవి, జడ్పీటీసీ లతారెడ్డి, వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డిలకు దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కొంతమంది ఇమామ్, మోజన్ లకు గౌరవవేతనం మంజూరు కాలేదని, అందుకు కృషి చేయాలని బిటెక్ రవిని కోరారు. స్పందించిన ఆయన అందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ సమితి అధ్యక్షుడు మహబూబ్ బాషా, కరిముల్లా, దర్బార్, గౌస్, మహమ్మద్ గౌస్, అమీరుద్దీన్, బాబా, ఫకృద్దీన్, టిడిపి నాయకులు మాబుషరీఫ్, గంగాధర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

వేంపల్లె: ఆగష్టు 28 (ప్రభాత వార్త):



పట్టణంలోని ఎరువుల దుకాణాల పైన జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం వ్యవసాయ శాఖ, మరియు విజిలెన్స్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరు ఎరువుల దుకాణాల పైన తనిఖీలు నిర్వహించగా ఆయా దుకాణాలలో సబ్సిడీ ద్వారా రైతులకు అందే ఎరువులు యూరియా, డిఏపి, ఎంఒపి, కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించిన అమ్మకాలు, కొనుగోలు వివరాలు సంబంధిత స్టాక్ రిజిస్టరు, మరియు రసీదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏ దుకాణ దారుడు అయినా ఎరువులు అధిక ధరలకు అమ్మినా మరియు బ్లాక్ మార్కెట్ కు తరలించిన అలాగే అనుమతి లేని ఎరువులు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి సీఐ నరసింహులు, విజిలెన్స్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి శివ శంకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అక్రమ నిర్మాణాలను అరికట్టండి

### కమీషనర్‌కు బివైఎస్ నాయకులు వినతి



కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 28 ప్రభాతవార్త :

పట్టణంలోని కోమటివానిచెరువు సమీపంలో ఉన్న బఫర్‌జోన్, వ్యవసాయ కాలువలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజనయువసేన రాష్ట్ర అధ్యక్షులు పునీత్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమీషనర్ ప్రమీళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పునిత్ మాట్లాడుతూ కోమటివానిచెరువు కాలువ అక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతుండడం వల్ల నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని, చుట్టు పక్కల వ్యవసాయ భూములకు నీరు అందక పోవడంతో రైతులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. ఈ అక్రమ కట్టడాల వల్ల వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే నీటి ప్రవాహం లేక చెరువు పొంగి వరదలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. బఫర్ జోన్ లలో నిర్మాణాలు చేపట్టడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుండడం వల్ల మున్సిపల్ ఆదాయానికి కూడా గండిపడుతోందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల స్పందించి పర్యావరణం, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అక్రమ నిర్మాణాలను వెంటనే ఆపాలన్నారు. ఈకార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు నవీన్, శశికుమార్, నిజాంబాషా, శ్రీనివాసులు, వినయ్‌కుమార్, భానుప్రకాష్, నాగేంద్ర, జగదీష్ పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తాం

మదనపల్లె, ఆగస్టు 28 ప్రభాతవార్త :



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళీలు తెలిపారు. గురువారం రూరల్ మండలంలోని కోళ్ల బైలు కాలనీనందు బషీరాబాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదానికి అనుకూలంగా తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం, వైసిపి నాయకులు ఆదాని కంపెనీలకు అమ్ముడుపోయారన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలకు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మండల కార్యదర్శి రెడ్డిశేఖర్, నారాయణమ్మ, మల్లమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి

నిమ్మనపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త



నిమ్మనపల్లి మండలం ముస్తూరు గ్రామపంచాయతీలోని దిగువ పల్లె గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడటం జరిగినది అసంపూర్తిగా ఉన్న గృహాలను వారం లోపల కంప్లీట్ చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను మరియు ఏఈ ని ఆదేశించడం జరిగినది గౌరవ జిల్లా కలెక్టర్ ఇచ్చిన టార్గెట్లు ఈ వారం లోపల అందరూ కంప్లీట్ చేయాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ బాబు డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు ఏఈ హౌసింగ్ అమర్నాథ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వరప్రసాద్ మరియు హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు

# ప్రకృతి సోయగాల నడుమ శివగిరి క్షేత్రం

- స్వయంభూగా వెలసిన ఉమామహేశ్వరుడు



గాలివీడు, ఆగస్టు 28(ప్రభాతవార్త):
ఓ వైపు పచ్చని ప్రకృతి అందాలు, మరోవైపు వివిధ ఆకృతులను పోలిన కొండగాళ్లు.. వీటి మధ్య చిన్న గుహలాంటి మందిరంలో కొలువుదీరిన నీలకంఠుడు.. ఇవన్నీ చూడాలంటే పేరాలగుట్టకు వెళ్లాల్సిందే. ఈ ఆలయం దశాబ్దాల కాలంగా ఆధ్యాత్మిక కేంద్రంగా పరిడవిల్లుతోంది. దట్టమైన చెట్ల మధ్య పక్షుల కీలకీలరావాలి, చుట్టూ గుట్టలు ఇలా ప్రకృతి సోయగాల నడుమ వెలసిన ఈ ఆలయ పరిసరాలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అటు భక్తుల్నీ, ఇటు ప్రకృతి ప్రేమికుల్నీ ఆహ్వానించే ఈ అరుదైన ఆలయం గాలివీడు పట్టణానికి 2 కిలోమీటర్ల దూరం కుమ్మరపల్లి వద్ద గల పేరాలగుట్టలో ఎత్తైన కొండల నడుమ కనిపిస్తుంది. కొండలో ఉత్తర అంచున ఉండే అతి పురాతనమైన ఈ ఆలయాన్ని కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ ఉన్న లింగం స్వయంభువుగా వెలసిందని, దీన్ని గమనించిన కొందరు స్థానికులు పశువుల కాపర్లు ఇచ్చిన సమచారంతో స్వామి వారికి ఒక ఆలయాన్ని నిర్మించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. ఈ ఆలయాన్ని చేరుకునేందుకు కొంత దూరం కొండ మార్గంలో నడిచి వెళితే భక్తులకు అక్కదేవతలు, నందీశ్వరుడు, పరమేశ్వరున్ని దర్శించుకోవచ్చు. ఏటా మాఘ అమావాస్య, శివరాత్రి పర్వదినాల్లో భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకుంటారు. స్వామి వారి మహిమలతో చెడు సంబంధ, ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ, వ్యాపార, సంతాన సమస్యలు తీరుతాయని భక్తుల ప్రఘాడ విశ్వాసం. అంతేగాక ఇక్కడే మరో పెద్ద గుహ వద్ద బండరాళ్లకు అనుసంధానంగా సామ్రాణి కలిగిన రాయి అందరినీ అబ్బురపరుస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. స్వామి వారి అభిషేకం సమయంలో ఈ సామ్రాణితోనే దూపం వేసేవారని శివయ్య భక్తులు చెబుతున్నారు. కొండపైన ఎప్పుడూ నిల్వ ఉన్న నీటి దొన (నీటిగుంట) ఉండేదని అయితే కాలక్రమేణా గుట్టలో గుణాది రాళ్లు, కప్పులు చీల్చేందుకు వేలంపాట పాడుకున్న గుత్తేదారులు పెట్టించిన నాట్ల దెబ్బకు అది కనుమరుగైందని స్థానికులు చెబుతున్నారు. అంతేగాక గుత్తేదారులు కొండను చీల్లే క్రమంలో నాట్లు పెట్టి పేలుస్తున్నారు. దీంతో ఆలయం చుట్టుపక్కల ప్రాంతం పూర్తిగా దెబ్బతిని ఆలయం కూడా నామరూపాలు లేకుండా పోతుందేమోనని భక్తులు సందేహిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతి పురాతనమైన ఆలయాలు ధ్వంసం కాకుండా పరిరక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వైభవంగా గణేష నిమజ్జన కార్యక్రమం



వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ కుటుంబాలు

పీలేరు ఆగస్టు 28 ప్రభాతవార్త:
పీలేరు బ్రాహ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో గణేష నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాదీ ఆనవాయితీగా సాగే పీలేరు బ్రాహ్మణ సామూహిక గణేష నిమజ్జన కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా పీలేరు మండలం, శివరామపురంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం సమీపంలోని గార్గేయనది ఒడ్డున అత్యంత ఉత్సాహంగా ఆనందోత్సాహాలమధ్య నిమజ్జనోత్సవం జరిగింది. గార్గేయ నది ఒడ్డున వినాయక విగ్రహాలను ఉంచి వేద పండితులు అందరూ షోడశ గౌరీ దేవి, గణపతి పూజలు చేసి, హారతులు సమర్పించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీదేవి, గణేశుడిపై భక్తి గీతాలు ఆలపించారు. సంఘ ఉపాధ్యక్షులు తెనాలి రామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ షోడశ గౌరీ దేవి పూజ అంటే 16 ఉపచారాలతో చేసే పూజ అని, ఈ పూజను వివాహిత స్త్రీలు సంతోషకర వైవాహిత జీవితం కోసం, అవివాహిత స్త్రీలు మంచి భర్త కోసం చేసుకునే పూజ అన్నారు. తల్లి గౌరీదేవిని, కుమారుడు వినాయకుడిని పూజిస్తారన్నారు. సంఘ కార్యదర్శి ఉద్యా ఫణీంద్ర శర్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసిన విగ్రహాలను ఉపయోగించాలన్నారు. బ్రాహ్మణ సంఘ సభ్యులు తెనాలి రామ సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ రావు, కె.వెంకటేశ్వర్లు, మయూరినాథ్, విరూపాక్షం కాశీనాథ్, నరసింహమూర్తి, అప్పయ్యబట్ల శ్రీధర్, కృష్ణ ప్రసాద్, టీచర్ ప్రసాద్, చంద్రశేఖర్ స్వామి కరణం రామ్మూర్తి, సత్యనారాయణ రావు, ఆంజనేయ శర్మ, ఎ.సాయి, కొనిదెన శివప్రసాద్, జి. శ్రీధర్, బాలాచార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



పులివెందుల , ఆగస్ట్ 28, ప్రభాత వార్త:
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పులివెందుల నియోజకవర్గ మండల పరిధిలోని గ్రామాలలోనూ మరియు పులివెందుల మున్సిపాలిటీ నందు ప్రజలు ఘనంగా పండుగను జరుపుకున్నారు. పులివెందుల మున్సిపాలిటీలో వీధి వీధిన గణనాథుడు కొలువు తీరారు. ఉదయం నుంచి ప్రతి గణనాథుని వద్ద ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక వ్రతం, వినాయక జననం , విశిష్టతను గురించి పురోహితులు వివరించారు. వివిధ రకాలైనటువంటి భారీ ప్రతిమలు కొలువు తీరాయి. ప్రతి విగ్రహం వద్ద తెల్లవారుజాముల వరకు ప్రజలు మేల్కొని నృత్యాలు చేస్తూ ఆటలాడుకుంటూ సరదాగా గడిపారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారికి మ్రొక్కులు మొక్కుకున్నారు. పలుచోట్ల ఆయా వినాయక సంఘ కమిటీల ఆహ్వానం మేరకు వైసిపి టిడిపి కాంగ్రెస్ భాజపా పార్టీ నాయకులు తరలివచ్చి స్వామివారి కి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల ప్రతిమలు చూడడానికి పట్టణ ప్రజలు ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో కలిసి మండపాలకు తరలివచ్చారు.

## వాడ వాడలా గణనాథుని విగ్రహాలు

లక్కిరెడ్డిపల్లి; ఆగస్ట్ 28 ప్రభాతవార్త
వినాయక చవితి పురస్కరించుకొని మండలంలోని వాడ వాడల వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు గురువారం లక్కిరెడ్డిపల్లి లోని మూడు రోడ్ల కూడలిలో బాలాజీ నగర్ టీచర్స్ కాలనీ పందిళ్ళపల్లి పాలెం గొల్లపల్లి చౌటుపల్లి అనంతపురం మద్దిరేవుల కోణం పేట దప్పేపల్లి వీరారెడ్డి గారి పల్లి బి ఎర్రగుడి చెంచర్లపల్లి గ్రామాలలో పెద్దపెద్ద విగ్రహాలను ఏర్పాటు చేశారు ప్రతిరోజు స్వాములవారికి నైవేద్యాలు సమర్పిస్తున్నారు అలాగే మధ్యాహ్న సమయంలో దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రాత్రి వేళల్లో హరికథ చెక్కభజన కళాకారులచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు మద్దిరేవుల గ్రామంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అనంతపురం గ్రామంలో టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి యనమల మదనమోహన్ తదితర నాయకులు సన్నిధిలో పాల్గొని పూజలు నిర్వహించారు.




## దక్షిణ ముఖ వినాయకుడికి ప్రజలు పూజలు



సుండుపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:
అన్నమయ్య జిల్లా అభివృద్ధికి గల సర్వ విఘ్నాలను తొలగించు దక్షిణ ముఖ వినాయక స్వామిని దర్శించుకొని దేవున్ని ప్రార్థించినట్లు రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా సుండుపల్లె గ్రామ పంచాయతీ, కొత్త వడ్డెపల్లె సమీపంలో ఉన్న పెండ్లి గుండ్ల దక్షిణ ముఖ వినాయకుడికి సుండుపల్లె, దుద్యాల,శిబ్యాల గ్రామ పంచాయతీల ప్రజలు ఉదయం పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో శెట్టి పల్లె శంకర్ రెడ్డి, యర్రపురెడ్డి హరినాథ రెడ్డి,లక్ష్మంపల్లె కార్తీక్ పాల్గొన్నారు.

## పాటూరి చేరికతో టిడిపికి ఇక తిరుగులేదు



చిట్వేలి, ఆగస్టు 28, ప్రభాతవార్త:
రాష్ట్రంతో పాటు, కేంద్రంలో కీలక రాజకీయ నాయకులతోనూ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ సత్సంబంధాలు కలిగి ఉన్న నా తమ్ముడు పాటూరి శ్రీనివాసులు రెడ్డి టిడిపిలో చేరికతో ఇక రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వానికి తిరుగుండదని కూడా చైర్మన్ నియోజకవర్గ టిడిపి భాద్యులు ముక్కా రూపనంద రెడ్డి అన్నారు. గురువారం కేఎస్ అగ్రహారం నందు పాటూరి నాయకత్వంలో ఉప ఎంపీపీ మొట్టయ్య గారి సుబ్రహ్మణ్యం రెడ్డి, చిట్వేలి ఎంపీటీసీ బండారు గుండయ్య, కంపసముద్రం ఎంపీటీసీ తుంగా కోటేశ్వర నాయుడు; కే ఎస్ అగ్రహారం సర్పంచ్ చేతిపట్టి ప్రసాద్, తుమ్మకొండ సర్పంచ్ పులిగంటి రెడ్డయ్య, ప్రముఖ నాయకులు నాగిరెడ్డి గిరిధర్ రెడ్డి,నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి,నాగిరెడ్డి చెంగల్ రెడ్డి,నాగిరెడ్డి ప్రేమ్ చంద్రారెడ్డి, నాగిరెడ్డి సురేంద్రారెడ్డి, నాగిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, కృష్ణయ్య, కస్తూరి ఓబయ్య నాయుడు, చింతా సత్యానంద రెడ్డి,రమణాయాదవ్ తో పాటు కేఎస్ అగ్రహారం నుంచి 300 కుటుంబాలు,కె కందుల వారిపల్లి నుంచి 50 కుటుంబాలు, చిట్వేలి నుంచి 100 కుటుంబాలు మరియు తుమ్మకొండ నుంచి 200 కుటుంబాలు కలిపి మొత్తంగా సుమారు 650 కుటుంబాలు పెద్ద ఎత్తున వైసీపీ నుంచి టిడిపి లోకి చేరారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న దీపం, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, శ్రీ శక్తి లాంటి సూపర్ సిక్స్ పథకాల అమలుతో రాష్ట్రం పురోగతి సాధిస్తుందన్న నమ్మకంతో ఆకర్షితులై ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ నుంచి పెద్ద ఎత్తున టిడిపిలోకి చేరికలు వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో కూటమికి నియోజకవర్గంలో తిరుగుండదని ధీమా వ్యక్తపరిచారు. రెండు దశాబ్దాల సుదీర్ఘకాలం తర్వాత ఎన్ని ఆటంకాలు వచ్చినా,ఎన్ని కుయుక్తులు పన్నిన్నా కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ తిరుగులేని విజయాన్ని సాధించారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన వంతెనలు, రోడ్లు, వివిధ శాఖల భవనాలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ అన్నతో సమానమైన పాటూరి శ్రీనివాసులు రెడ్డికి, తనకు ఇదివరకు పార్టీ వేరుగా ఉండేదని టిడిపిలోకి చేరికతో ఆ అడ్డు తొలగిందని ఇక కలిసి ప్రజలకు సేవ చేస్తామన్నారు.తదుపరి పాటూరి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను పార్టీలోకి ఆహ్వానించిన కూడా చైర్మన్ రూపానంద రెడ్డికి, నాతో పాటు టిడిపిలోకి చేరిన నాయకులకు, ప్రజలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు గుత్తి నరసింహ,జయప్రకాష్,కొండప్పగారి వెంకటసుబ్బారెడ్డి,మోసాటి చిన్న,ఎర్రబ్బిగారి సుబ్రహ్మణ్యం, ఎర్రబ్బిగారి శివ, చేతిపట్టు లడ్డు, కనగాని రామచంద్రయ్య,కనగాని తిరుపాలు,కూటమి నాయకులు,కార్యకర్తలు, మహిళలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్లె పల్లెనా విఘ్నేశ్వరుడు...

ఖాజీపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పల్లె పల్లెనా వినాయకుని ప్రతిమలను నెలకొలపి పూజలు నిర్వహించారు. మండలంలోని ప్రతి పల్లెలో భక్తాదులు రెండు, మూడు ప్రతిమలను ఏర్పరచి పూజలు నిర్వహించారు. ఉదయం నుండి పూజాధికాలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదానాన్ని చేసి సాయంత్రం నుండి భజనలు, కోలాటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో వెలసిన వినాయకుడి మూలవిరాట్ కి కుమ్మితి వెంకట సుబ్బారెడ్డి, కుమారి దంపతులు పులకాపన, అభిషేకాలు నిర్వహించి రాత్రి భక్తులతో, గ్రామస్థులతో కలసి భజనలు నిర్వహించారు. మండలం మొత్తం మీద వినాయకచవితి పర్వదినాన్ని ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఏర్పరచిన ప్రతిమల నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు, పండుగ తొలి రోజు నుండి స్వామివారి దగ్గర ఉంచి పూజలు అందుకున్న లడ్డులను వేలం వేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జన ఉత్సవాలను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని పోలీసు శాఖ వారు నిర్వాహకులకు సూచించారు.

## పార్టీకోసం పని చేసేవారికే ప్రాధాన్యత



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిటెక్ రవి

పులివెందుల, ఆగస్ట్ 28, ప్రభాత వార్త:
మండలంలోనీ జడ్పిటిసి ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఉత్సాహంలో తెదేపా పులివెందుల మున్సిపాలిటీ నందు కూడా పాగా వేసి దిశగా వైసీపీకి ఝలక్ ఇస్తోంది. శ్రీరామ హాల్ రోడ్‌లోని డాక్టర్ కొంగనపల్లి సాయి కిషోర్ కొంగనపల్లి శ్రీనివాసులు కుటుంబంతో సహా 20 కుటుంబాలు మరియు వెంకటేశ్వర రెడ్డితో సహా 40 కుటుంబాలు నియోజక వర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బీటెక్ రవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వైయస్ రాజారెడ్డి సతీమణి జయమ్మ సర్పంచ్ అయినప్పటి నుంచి నమ్మిన బంటులా ఉంటూ వైయస్ కుటుంబానికి కట్టప్పలా సేవ చేసిన బలిజ సామాజిక వర్గానికి చెందిన బలమైన కొంగనపల్లి శ్రీనివాసులు కుటుంబాన్నీ వైసీపీ పట్టించు కోక పోవడంతో టిడిపిలోకి వెంకట సాయి కిషోర్ తో సహా 20 కుటుంబాలు చేరారని అలాగే వెంకటేశ్వర్ రెడ్డి కూడా అసంతృప్తితోనే టిడిపిలో చేరారన్నారు. పులివెందుల మున్సిపాలిటీ కైవసం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నామని అందులో భాగంగానే చేరికలు ఉన్నాయన్నారు. ఇది ట్రైల్ మాత్రమే అని మరిన్ని చేరికలు ముందు ముందు భారీగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా , టిడిపి నాయకులు పార్థసార రెడ్డి, తూట్ల మధుసూదన్ రెడ్డి, వెంకటరామి రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, పుష్ప నాథరెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకచవితి పండగ

### పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రముఖులు



వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 28 ప్రభాతవార్త :
వినాయకచవితి పండగను బుధవారం పట్టణంలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. వాడవాడ వినాయక విగ్రహాలను భారీగా ఏర్పాటు చేసి వైభవంగా పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాల్లో వినాయక చవితి పూజలు జరిగాయి. పలు వార్డుల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించి భజనలు చేశారు. శుక్ర, శని, ఆదివారాల్లో మూడురోజులు పాటు వినాయక విగ్రహాలను భారీగా ఊరేగింపుతో నిమజ్జనం చేయనున్నారు. టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్, వైకాపా నాయకులు వినాయక విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మిట్స్ యూనివర్సిటి ఛాన్సలర్ డాక్టర్ నాదేళ్ళ విజయభాస్కర్‌చౌదరి, జనసేన పార్టీ రాయలసీమకో కన్వీనర్ రాందాస్ చౌదరి, బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వినాయక చవితి పండగ సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా డిఎస్‌పి మహేంద్ర పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఉపాధి హామీ పనులను ఆకస్మిక తనిఖీ



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

కె.వి.పల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త:
మండలంలోని వగళ్ళ, కేవీ పల్లి జీపీ లలో ఉపాధి హామీ పథకం నందు జరుగుతున్న పనులను పథక సంచాలకులు శ్రీ వెంకట రత్నం అకస్మితంగా సందర్శించారు. వగళ్ళ పంచాయతీ నందు లోకేశ్వర రైతు పొలంలో నాటుకున్న మామిడి మొక్కలను పరిశీలించారు.రైతుకు గిట్టుబాటు ధరలు రావాలంటే మంచి దిగుబడినిచ్చే హిమాపసంద్, కేసర,మరియు బెంగళూరు మంచి రకాలను ఎంపిక చేసుకొని,పెట్టుకోవాలని తెలిపారు. మొక్కల సంరక్షణకు ప్రభుత్వం నుండి 3 సంవత్సరాలు నీళ్ళు పోయడానికి, దున్నుటకు, ఎరువులకు, అంతర పంటలకు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అనంతరం కేవీ పల్లి పంచాయితిలో సిద్దయ్య పొలంలో జరుగుతున్న సేద్యపు కుంటను పరిశీలించి, మస్టర్ నందు నమోదు చేసిన శ్రామికుల పేర్లు హాజరు పరిశీలించి, మన మండలం నందు ఉపాధి హామీ పథకం నందు పనులు చెసే వారికి 100 రోజులు పని కల్పిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకం నందు 1 రోజుకు వేతనం 307/ రూపాయలు ఉన్నది. దానికి సరిపడు పని చేయాలని చూసించారు. ఒక జాబ్ కార్డు కలిగిన కుటుంబం పని చెస్తే 100 రోజులకు 30700/ రూపాయలు లబ్ధి పొందవచ్చన్నారు. ప్రతి రైతు పొలంలో కండిత కందకాలు, బండ్ ప్లాంటేషన్,సేద్యపుగుంట తదితర పనులు చేసుకోవచ్చని తెలిపారు.

## కోచింగ్ లేకుండా రెండు ప్రభుత్వ ఉద్యోగాలు



సుండుపల్లె ఆగస్టు 28, ప్రభాతవార్త :
మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామం తోటి పల్లికి చెందిన కొండల జగన్ 28 ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్షల్లో ఇంగ్లీష్ విభాగంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు లో డిస్ట్రిక్ట్ లో 5వ ర్యాంకు 81.3 మార్కులు, మరియు టీజీటీ ఇంగ్లీష్ జోన్ 4లో 25 ర్యాంకు 78.3 మార్కులు సాధించాడు. కేవలం 2.5 నెలల ప్రిపరేషన్తో ఏపీ జూలై 2024 టెట్ పరీక్షలో 126 మార్కులు వచ్చాయి. ప్రైవేట్ స్కూల్లో ఉదయం 8:45 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు పని చేస్తూ మధ్యాహ్నం 2 నుంచి 11 వరకు రోజుకు 8 గంటలు అలా చదువుతూ కేవలం 7 8 నెలల్లోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు.కోచింగ్ లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు అని నిరూపించాడు.తన తండ్రి ప్రోత్సాహం తన కష్టం మరియు పట్టుదలే ఇందుకు కారణం అని అన్నాడు. తన కుటుంబంలో నలుగురు సభ్యులు ఉన్నారు తండ్రి డిగ్రీ వరకు చదువుకున్నారు ప్రవేట్ టీచర్ గా పని చేసేవాడు.అమ్మ గృహిణి మరియు అక్క ప్రైవేటు టీచర్ మొదటి గురువు తన నాన్నే అని చెప్పాడు.

## గొర్రెల దొంగతనం పై కేసు నమోదు....

ముద్దనూరు.ఆగస్టు28. ప్రభాతవార్త:
మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ నికి చెందిన గుజ్జల జయరాముడు గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తుండగా మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మూడు పొట్టేళ్ళు, రెండు గోర్లు ను దొంగలించకపోవడంతో బుధవారం నాడు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ మైనుద్దీన్ కేసు నమోదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

### సైనికులకు వికలాంగుల పెన్షన్

## వారి త్యాగాలకు గుర్తింపు

(ఢిల్లీ హైకోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, ఆగష్టు 28 ప్రభాతవార్త :
సైనికులకు వికలాంగుల పెన్షన్ ఇవ్వడం అనేది ఉదార చర్య కాదని సైనికులపై రక్షణ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన 300 పిటీషన్లను త్రోసిపుచ్చుతూ ఢిల్లీ హైకోర్టు ఈ తీర్పును వెలువరించింది. సైనిక సిబ్బంది వికలాంగుల పెన్షన్లకు అర్హులని తేల్చి సాయుధ దళాల ట్రిబ్యునల్ జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ రక్షణ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన పిటీషన్‌ను జస్టిస్ షాలిందర్ కౌర్‌లతో కూడిన ధర్మాసనం తిరస్కరించడమే కాకుండా సాయుధ దళాల సిబ్బందికి వికలాంగుల పెన్షన్ ఇవ్వడం దాతృత్వ చర్య ఏమీ కాదని, వారు జాతికి చేసిన త్యాగాలకు అది న్యాయమైన గుర్తింపు అని ధర్మాసనం పేర్కొంటూ సైనిక సేవల్లో భాగంగా వారు అంగవైకల్యానికి గురై అస్వస్థతల రూపంలో అంగవైకల్యం అనేది వ్యక్తమవుతుందని, వారి ఆర్థిక భద్రత గౌరవంతో జీవించడానికి పెన్షన్ దోహదపడుతుందని తెలుపుతూ పీస్ స్టేషన్లలో కూడా కఠినమైన క్రమశిక్షణ, సుదీర్ఘ పని గంటలు, పరిమిత వ్యక్తిగత స్వేచ్ఛ మొహరింపునకు సంసిద్ధత వంటి అంశాల కారణంగా సైనిక సేవ అంతర్గతంగానూ ఒత్తిడితోనూ కూడుకున్నదని కూడా పేర్కొంది. కుటుంబానికి దూరంగా ఉండటం, సవాల్‌తో కూడిన వాతావరణంలో జీవించడం, ఆకస్మిక బదిలీలు, విధుల అనిశ్చితిని ఎదుర్కోవడం వంటి మానసిక భారం సైనికులపై పడుతుందని, దీనికి అదనంగా నిరంతర పోరాట శిక్షణ ప్రభావం మానసిక అలసటకు గురవుతారని కూడా ధర్మాసనం వెల్లడిస్తూ సైనిక సేవ పీస్ స్టేషన్‌లలోనూ కార్యాచరణ మండలాల్లోనైనా అంతర్గత ఒత్తిడిని కలుగచేస్తుందని, ఈ పరిస్థితుల నేపథ్యంలో సిబ్బంది రక్తపోటుకు గురయ్యే అవకాశం కూడా ఉంటుందని తెలిపింది. మెడికల్ బోర్డు సంబంధిత వ్యక్తికి సంబంధించిన వివరాలను సరిగా పరిశీలించి నమోదు చేయకపోతే ఒక వ్యాధి జీవన శైలి రుగ్మతను సూచిస్తూ వికలాంగుల పెన్షన్ మంజూరును తిరస్కరించడం అనేది తగిన కారణం కాజాలదని ధర్మాసనం పేర్కొంది. ఫోర్స్ సిబ్బందిని పీస్ స్టేషన్‌లలో నియమించినపుడు వైకల్యం ప్రారంభమైందనే కారణంతోనే వికలాంగుల పెన్షన్‌ను తిరస్కరించలేమని ధర్మాసనం వెల్లడించింది. కొన్ని కారణాలు చూపిస్తూ సాయుధ దళాల సిబ్బందికి వికలాంగుల పెన్షన్ నిరాకరించబడడం నిరాశపరిచిందని ధర్మాసనం పేర్కొంటూ సైనికులకు వికలాంగుల పెన్షన్ ఇవ్వడం ఉదార చర్య కాదని, అది జాతికి వారు చేసిన త్యాగాలకు గుర్తింపు అని ఢిల్లీ హైకోర్టును తీర్పును వెలువరించింది. (యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్ ఎదిరి కల్నల్ బల్బీర్ సింగ్ (రిటైర్డ్), డబ్ల్యుపి నెం.140/2024 సిఎం అప్పీల్ నెం.634, 635/2024, ఢిల్లీ హైకోర్టు తే.08-7-2024)

## వైభవంగా వినాయక చవితి వేడుకలు



బద్వేల్ అర్బన్ ఆగస్టు 28 : ప్రభాతవార్త :
బద్వేల్ మున్సిపాలిటీ పరిధి 12,వ వార్డు శివానగర్లో వినాయక చవితి పురస్కరించుకొని ఉత్సవ కమిటీ సభ్యులు దీపక్ డ్రైవింగ్ స్కూల్ చెన్నయ్య, అమ్మ డ్రైవింగ్ స్కూల్ నాగరాజా, బొడ్డు తిరుపతి, గాజుల వంశీ, కొణిదన విజయ్ కుమార్, మంచా హరీష్, బొడ్డు రవి కొమ్మురాజి శ్రీనివాసులు, మరియు పలువురు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం జరిగింది. రెండవ రోజు మహిళలు వివిధ రకాల రంగవల్లులను తీర్చిదిద్దారు, పబ్బతి శ్రీదేవి, అక్కిశెట్టి జ్యోతిర్మయి, పత్తి పుష్పలతలు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు, మహిళలు వేసిన ముగ్గులకు యనమల శ్రీధర్, మేడమ్ హరిబాబు వారి సహకారంతో బహుమతులను అందజేశారు, స్వామివారి ఉత్సవాలలో పాల్గొన్న పలువురు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, అలాగే సాయంత్రం వినాయకుని వద్ద పలువురు మహిళలకు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు, పలువురు చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు,ఈ కార్యక్రమంలో పెసల నాగరాజా,బి.సాయి, మంచా నాగార్జున, సుబ్రహ్మణ్యం, బొడ్డు తిరుపతి పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు



## నేతాజీ నగర్ 2వలో గజముఖ వినాయకుడు

ప్రొద్దుటూరు ఆగస్టు 27 ప్రభాతవార్త
మున్సిపల్ పరిధిలోని నేతాజీ నగర్ రెండవ వీధిలో గజ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని 20వ వార్షికోత్సవం సందర్భంగా గజముఖ వినాయకుడిని ప్రతిష్టించి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేతాజీ నగర్ రెండవ వీధిలో గత 20 సంవత్సరాలుగా పలురూపాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి కుల మతాలకతీతంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం 20వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలన్న ఉద్దేశంతో గజముఖ వినాయక స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించామన్నారు. ఈ నేతాజీ నగర్ రెండవ వీధి ప్రత్యేకత ఏమంటే వీధిలోని ప్రజలంతా కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి వేడుకలను జరుపుకోవడం అన్నారు ఈ వినాయక ఉత్సవాలను ఐదు రోజులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించి ఆరో రోజు నిమజ్జన కార్యక్రమం ఉంటుందన్నారు నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు భువన్ పవన్ లిఖిత్ హితేష్ రెడ్డి సంపత్ గిరి ప్రవల్లిక వైష్ణవి మోనిక లక్ష్మి మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని...

రాజంపేట ఆగస్టు28, ప్రభాతవార్త
రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని రాజంపేట జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మోన ప్రదర్శన నిర్వహించారు. గురువారం ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి పాత బస్టాండ్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నాయకులు మాట్లాడుతూ రాజంపేటలో బ్రిటిష్ కాలం లోనే సబ్ కలెక్టర్ ఆఫీసు,అన్ని ప్రధాన పట్టణాలకు రైల్వే మార్గము,అపార జల సంపద,ఉద్యాన వన పంటలు, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఖనిజాలు, టూరిస్ట్ హబ్ గా అవకాశం ఉన్నాయి వివరించారు. ప్రజల మనోభావాలను తీసుకొని రాజంపేట జిల్లా కేంద్రం చేసే విషయంలో మంచి నిరయం తీసుకోవాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపము



ప్లే కార్డులతో జేఏసీ నిరసన